క్లుప్తంగా

దుర్గామాత కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



పూజల్లో దాసరి మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: దుర్గామాత, అయ్యప్పస్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రార్థించారు. మండలంలోని మడిపెల్లి, మల్యాల గ్రామాల్లో మంగళవారం ఆయన దుర్గామాతలను దర్శించుకున్నారు. మండల కేంద్రంలోని పాండవుల గుట్టవద్ద నిర్మాణంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అయ్యప్ప ఆలయం ప్రశాంత వాతావరణంలో నిర్మాణం అవుతండడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్సై వెంకటేశ్

కాల్వశ్రీరాంపూర్: మండంలోని వివిధ గ్రామాల్లో గురువారం నిర్వహించే దసరా ఉత్సవాలకు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కాల్వశ్రీరాంపూర్‌లో ఏటా నిర్వహించే దసరా ఉత్సవాల్లో భాగంగా శమీపూజ కోసం మొరం పోసి నేలను చదును చేశారు. కాల్వశ్రీరాంపూర్ ఎస్సై వెంకటేశ్ స్థలాన్ని పరిశీలించారు. కాల్వశ్రీరాంపూర్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి పాండవుల రథం ఊరేగింపు కోసం అంగడి బజారు, బస్టాండ్ ప్రాంతం నుంచి రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు తొలగించారు. గుంతల్లో మొరం పోశారు. మాజీ సర్పంచ్ మాదాసు సతీశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


కుటుంబ విలువలు కాపాడుకోవాలి



మాట్లాడుతున్న పుట్ట సదయ్య

కాల్వశ్రీరాంపూర్: ప్రతీఒక్కరు కుటుంబ విలువలు, వాటి పరిరక్షణకు పాటు పడాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సేవా ప్రముఖ్ పుట్ట సదయ్య పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ స్థాన వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మీర్జంపేట గ్రామంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా దేశ అభ్యున్నతి, వ్యక్తిత్వ నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు దేశ నిర్మాణానికి కుటుంబమే ఆధారమన్నారు. హిందుత్వ జీవన విధానం విశ్వ శాంతికి దోహదం చేస్తుందన్నారు. మాజీ ఎంపీటీసీ గూడెపు జనార్ధన్‌రెడ్డి, నాయకులు పాయకరావు నాగరాజు, ఉల్లి హరీశ్, ఉయాల నరేశ్, ఉదయ్, శ్రీకాంత్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కార్మిక నేత కుమారస్వామి వర్ధంతి



నివాళి అర్పిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా ఐఎఫ్‌టీయూ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కార్మిక నేత కుమారస్వామి వర్ధంతి నిర్వహించారు. యైటింక్లయిన్‌కాలనీ ఆర్జీ–2 జీఎం కార్యాలయం ఎదుట ఉన్న స్థూపం వద్ద జెండా ఎగురవేశారు. అనంతరం కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ నేతగా కుమారస్వామి కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరేశ్, వైస్ ప్రెసిడెంట్ బి.అశోక్, నాయకులు రాజేశం, రవికుమార్, బుచ్చమ్మ, పద్మ, రాజనర్సు, లింగయ్య పాల్గొన్నారు.

12 ఏళ్ల నుంచి రామ్‌లీలా

యైటింక్లయిన్‌కాలనీ: విజయదశమి రోజు ప్రజలంతా చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా రావణ దహనం(రామ్‌లీలా) కార్యక్రమం జరుపుకుంటారు. గత 12 ఏళ్ల నుంచి వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాలో రామ్‌లీలా కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కండెం సురేశ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంప్లెక్స్ వద్ద గల జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటారు.

రోడ్లు గుంతలమయం



పొత్కపల్లిలో గుంతలమయంగా ప్రధాన రోడ్డు

పిట్టలఎల్లయ్యపల్లెలో రోడ్డు ఇలా

ఓదెల: మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు ధ్వంసం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పిట్టలఎల్లయ్యపల్లె రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. బైక్‌లు, ట్రాక్టర్లు వెళ్లేటప్పుడు గుంతల్లో నిలిచిన మురికినీరు చిల్లడంతో రోడ్డంతా బురదమయం అవుతోంది. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. పొత్కపల్లి గ్రామంలో లెవల్ క్రాసింగ్ గేట్ నుంచి పోషమ్మగుడి వరకు రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారటంతో ప్రయాణికులు ప్రయాణం సాగేదెట్లా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుర్తి గ్రామ శివారులో తారురోడ్డు నిర్మించి కల్వర్టు నిర్మించక పోవడంతో గుంతలు పడి ప్రయాణానికి ఇబ్బందిగా మారింది. నిధులు మంజూరైనా కాంట్రాక్టర్ పనులు పూర్తిచేయక వదిలివేయటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికంగా ఆరోపణలున్నాయి. వెంటనే రోడ్లను బాగుచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్ శాంతినగర్‌లో రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో శాంతినగర్ తీన్‌రస్తాలో ఇనుప స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. మూలమలుపు కావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రామగుండం నగరపాలక సంస్థ అధికారులు స్పందించి రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాలను తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500



పెద్దపల్లిరూరల్: పూజల్లో పాల్గొన్న భక్తులు



యైటింక్లయిన్‌కాలనీ: పూజల్లో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

దుర్గాదేవిగా అమ్మవారు

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/ఎలిగేడు/యైటింక్లయిన్‌కాలనీ/రామగుండం/జూలపల్లి/ముత్తారం/ఓదెల: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు దుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. చిన్నారులను నవదుర్గలుగా భావించి పూజలు చేశారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. దుర్గామాత మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు.



పెద్దపల్లిరూరల్: దుర్గాదేవి రూపంలో అమ్మవారు



ముత్తారంలో..



రామగుండం: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో..



ఓదెల: కొలనూర్‌లో..



ఎలిగేడులో ప్రత్యేక పూజలు



ఎలిగేడులో కుంకుమపూజ..



జూలపల్లిలో ప్రత్యేక పూజలు..



సుల్తానాబాద్‌లో అన్నదానం

ఉద్యోగ విరమణ సన్మానం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో విధులు నిర్వహించి విరమణ పొందుతున్న ఉద్యోగులను ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సామంత మంగళవారం సన్మానించారు. ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లోని కాకతీయ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో విరమణ పొందుతున్న జి.సత్యనారాయణ, టి.రాజేశ్వర్‌రావుకు జ్ఞాపికలు అందించి, శాలువా కప్పి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు విద్యుత్ ఉత్పత్తిలో చేసిన సేవలను కొనియాడారు. అధికారులు, ఉద్యోగులు, వివిధ యూనియన్లకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న ఈడీ చందన్‌కుమార్ సామంత

కనుల పండువగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

సుల్తానాబాద్: పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి, రుక్మిణి సమేత రథోత్సవం పట్టణ పురవీధుల్లో కనుల పండువగా జరిగింది. మంగళవారం రాత్రి పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అంతకు ముందు ఆలయ పూజారి శ్రవన్‌కుమార్ ఆలయం ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్లు పల్ల మురళి, అల్లంకి సత్యనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయం

సుల్తానాబాద్: రైతు సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయమని సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని సుల్తానాబాద్ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం 131వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ రిపోర్ట్‌ను సభ్యులు ఆమోదించారు. సంఘం సభ్యులకు రైతులకు 6శాతం డీవిడెండ్ ప్రకటించారు. రూ.16,70,888 డీవిడెండ్ మొత్తాన్ని రైతులకు చెక్కుల రూపంలో అందజేశారు. సమావేశంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్.వెంకటేశ్వర్లు కార్యదర్శి బూర్గు సంతోష్‌కుమార్, పాలకవర్గ సభ్యులు పన్నాల రాములు, సురేశ్‌రెడ్డి, గోపయ్య, రాజయ్య, ఓదెలు, లక్ష్మయ్య, సుగుణాకర్, కమలమ్మ, పోచమ్మ, పద్మ పాల్గొన్నారు.



డీవిడెంట్ చెక్కు అందజేస్తున్న చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్

చకచకా శివాలయం పునర్ నిర్మాణ పనులు



ఓదెల: మండలంలోని కొలనూర్ గ్రామంలోని శివాలయం పునర్ నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయి. కాకతీయుల కాలం నాటి శివాలయం పూర్తిగా శిథిలావస్థలోకి చేరటంతో భక్తులు, గ్రామస్తుల సంకల్పంతో పునర్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పాలకవర్గం సేకరించిన కోటి రూపాయలతో పనులు వేగవంతమయ్యాయి. ప్రస్తుతం సేకరించిన కోటి రూపాయలతో పునర్ నిర్మాణ పనులు పైకప్పు వరకు వచ్చాయి.

సాంఘిక సంక్షేమ వసతి గృహంలో అడ్మిషన్లకు ఆహ్వానం

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ ఐదో తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు అడ్మిషన్లు ఉన్నాయని, దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వార్డెన్ సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హాస్టల్‌లో చేరే ఐదో తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో, మల్యాల మోడల్ స్కూల్లో ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. హాస్టల్లో చేరే విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, విద్యా సామగ్రి, బెడ్ షీట్లు, షూస్, స్కూల్ బ్యాగు, ట్రంక్ బాక్స్, నెలకు రూ.200 నగదు ఇస్తామని వివరించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్‌కార్డు, కులం, ఆదాయం, ధృవీకరణ పత్రాలు, రెండు పాస్ పోర్ట్‌సైజు ఫొటోలు, బోనాఫైడ్ సర్టిఫికెట్లు దరఖాస్తుకు జత చేయాలని సూచించారు. వివరాలకు 94914 81308 నంబర్‌ను సంప్రదించాలన్నారు.



భూగర్భ వంతెనలోకి డ్రైనేజీ నీరు

రామగుండం: పట్టణంలోని రైల్వే భూగర్భ వంతెనలోకి చుట్టుపక్కల కాలనీల నుంచి డ్రైనేజీ నీరు వచ్చి చేరుతోంది. దీంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి భూగర్భ వంతెనలోకి నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు.

విజేతలకు బహుమతి



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్ శాంతినగర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంగళవారం బహుమతులు పంపిణీ చేశారు. రామగుండం కార్పొరేషన్ 21వ డివిజన్ వీర్లపల్లి గ్రామంలో భవానీ యూత్ సద్దుల బతుకమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పోటీలో గెలుపొందిన విజేతలకు వెండి కుంకుమ భరణీలు అందించారు. సొసైటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



సుల్తాన్‌పూర్‌లో కుక్కల స్వైరవిహారం

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్‌లో రోడ్లపై కుక్కలు స్వైరవిహారం చేస్తుండటంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. వారంరోజుల్లో ఐదు బర్రెలు, ముగ్గురు మనుషులను కరచినట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కుక్కల బారినుండి కాపాడాలని కోరుతున్నారు.

గ్రూప్-2 విజేతకు.. విద్యార్థికి సన్మానం

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన నిరుపేద నేతకార్మిక కటుంబానికి చెందిన దేవసాని వెంకటేశ్ గ్రూప్–2లో ఉద్యోగం సాధించాడు. బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ ఆధ్వర్యంలో సన్మానించి వెంకటేశ్‌కు, అతని తల్లి లక్ష్మికి నూతన వస్త్రాలు బహూకరించారు. అలాగే ఎస్‌జీఎఫ్ అండర్–14లో జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చి జోనల్ స్థాయి క్రీడల్లో ఆడేందుకు ఎంపికైన జూలపల్లికి చెందిన కోడూరి దీప్తిని సన్మానించి నూతన వస్త్రాలు బహూకరించారు. గుడిపాటి సంతోష్‌రెడ్డి, భూసారపు రవీందర్, మేరుగు రమేశ్, రుద్ర రాజేశం, బైరి భూమయ్య, ఆవుల రాజు, రాజశేఖర్, సత్యం పాల్గొన్నారు.



గ్రూప్-2 విజేతను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

పగిలిన పైపులైన్.. తాగునీరు వృథా



రామగుండం: పట్టణంలోని ప్రధాన రహదారి మధ్యలో తాగునీటి పైపులైన్ పగిలిపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే పైపులైన్ పునరుద్ధరణ పనులు చేపట్టి, తాగునీటి వృథాను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.